రష్యన్ జానపద గాథలు



# మాయ గుర్రం- మేటి గుర్రం





# మాయ గుర్రం - మేటి గుర్రం



అనగా అనగా ఒక ముసలాయన. అతనికి ముగ్గురు కొడుకులు. చిన్నవాడిని వెర్రివెంగళాయ్ ఇవాన్ అని పిలిచేవారు.

ముసలాయన పొలంలో గోధుమ చల్లాడు. పైరు కంకులు వేసి కన్నులపండుగగా ఉంది. కాని అక్కడక్కడా పైరు వాలిపోయి, ఎవరో కాళ్లతో తొక్కేసినట్టు ఉంది.

ముసలాయన కొడుకుల్ని పిలిచి:

"ఒరే అబ్బాయిలూ మీరు వంతులు వేసుకుని ప్రతి రాత్రీ పొలంలో కాపలాకాసి, దొంగను పట్టుకోండి!" అన్నాడు.





తొలి రాత్రి వచ్చింది.

పొలం కాపలాకి పెద్ద కొడుకు వెళ్లాడు. కాసేపు కాపలా ఉండి, ఇక నిద్రపోదామని బుద్ధిపుట్టి, పొలంలో ఉన్న గడ్డివాములో దూరి, తెల్లవారేవరకు నిద్రపోయాడు.

తెల్లవారాక ఇంటికి వెళ్లి:

“రాత్రి అంతా నిద్రలేదు. పొలం కాపలాకాసి చలికి గడ్డకట్టుకుపోయానే గాని, దొంగ ఎవ్వరూ కనబడలేదు,” అన్నాడు.





మలి రాత్రి వచ్చింది.

పొలం కాపలాకి నడిపివాడు వెళ్లాడు. వీడూ రాత్రి అంతా గడ్డివాములో దూరి హాయిగా పడుకున్నాడు.

మూడో రాత్రి వచ్చింది.

ఇక వెర్రివెంగళాయ్ ఇవాన్ వంతు వచ్చింది. కజ్జికాయ ఒకటి జుబ్బాలో దాచేసుకుని, ఒక తాడు పుచ్చుకుని పొలం బయలుదేరాడు. పొలంలోకి వెళ్లి, ఒక రాతి మీద కూర్చుని, కజ్జికాయ పిసరు పిసరూ కొరుక్కుని తింటూ, ఒక్క కునుకైనా తీయకుండా కాపలా కాశాడు ఇవాన్.





సరిగ్గా అర్ధరాత్రప్పుడు దౌడు తీస్తూ ఒక గుర్రం పొలంలోకి జొరబడింది – ఆ గుర్రం వెంట్రుకలన్నీ వెండీ, బంగారమున్నూ. అది దౌడు తీస్తూంటే భూమి గజగజ వణికి పోయింది. దాని ముక్కుపుటాల్లోనుంచి పొగ ఎగజిమ్ముతోంది, చెవుల్లోనుంచి మంటలు మండుకొస్తున్నాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1273**

* * *

**Read other books by Manchi Pustakam@**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Manchi+Pustakam&id=46**